# కామారెడ్డి బరిలో సారు.. ఊరూరా జన హోరు


భవానీపేటలో గొర్రెపిల్లను ఎత్తుకున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


చిన్నారులతో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

- దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నది
- ఆరు నెలల్లో మాచారెడ్డి మండలానికి కాళేశ్వరం జలాలు
- అభివృద్ధిలో పరుగులు తీసున్న తెలంగాణ రాష్ట్రం
- రోడ్ షోలో ప్రభుత్వ విప్

మాచారెడ్డి, నవంబర్ 26 : కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రైతులకు కరెంట్ కష్టాలు తప్పవని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ తరఫున ఆదివారం ఉమ్మడి మాచారెడ్డి మండలంలోని భవానీపేట, పాల్వంచ, మాచారెడ్డి, అక్కాపూర్, ఘన్‌పూర్, లచ్చాపేట, చుక్కాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని అన్నారు. దశాబ్దాల నుంచి అభివృద్ధిలో వెనుకబడ్డ తెలంగాణ ప్రాంతాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధిలోకి తీసుకువచ్చి సంక్షేమం వైపు రాష్ట్రం పరుగులు తీస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తే.. వ్యవసాయం తెల్వని రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్ చాలు ఒకే సారి మూడు ఎకరాలకు సరిపడా నీళ్లు పారించుకోవచ్చని అనడం సరికాదన్నారు. ఆయనకు వ్యవసాయం గురించి తెలిస్తే అలా మాట్లాడి ఉండేవాడు కాదన్నారు. దేశంలో రైతుల సమస్యలు తెలిసిన ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రైతులకు కరెంట్ కష్టాలు తప్పవని, అభివృద్ధిలో మళ్లీ 50 ఏండ్లు వెనుకకు వెళ్తామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఇప్పుడున్న ఆసరా పింఛన్‌ను మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే విడుతల వారీగా రూ.5 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఆరు నెలల్లో మాచారెడ్డి మండలానికి కాళేశ్వరం జలాలు వస్తాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో మహిళలు బోనాలతో గంప గోవర్ధన్‌కు స్వాగతం పలికారు. ఆట, పాటలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు, జడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం, రాజాగౌడ్, పొన్నాల లక్ష్మారెడ్డి, ముస్తాక్‌హుస్సేన్, భూక్య నర్సింహులు, షేక్ అజీజ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు గంగపుత్ర సంఘం మద్దతు



బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న గంగపుత్ర సంఘం సభ్యులు

కామారెడ్డి, నవంబర్ 26 : కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌కు పట్టణ గంగపుత్ర సంఘం సభ్యులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని గంగపుత్ర సంఘం పట్టణ అధ్యక్షుడు గాదం లక్ష్మీనారాయణ తెలిపారు. పట్టణంలోని గంగపుత్ర సంఘం సభ్యులు ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో తీర్మానం చేసినట్లు చెప్పారు. గంగపుత్రులకు బీఆర్ఎస్ ప్రభుత్వం తరఫున ఉచిత చేప పిల్లలు, రొయ్యలు చెరువులో విడుదల చేయడం, సబ్సిడీలో రెండు, నాలుగు చక్రాల వాహనాలు ఇచ్చి ఆర్థికంగా ఎదుగుదలకు ఎంతో సహకరించారని తెలిపారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

కామారెడ్డి/రాజంపేట్/బీబీపేట్/దోమకొండ/భిక్కనూరు, నవంబర్ 26 : కామారెడ్డి జిల్లా కేంద్రంతోపాటు పలు మండలాలు, గ్రామాల్లో కేసీఆర్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని, బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కామారెడ్డిలోని 7, 8వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు నిట్టు కృష్ణమోహన్, భూక్యా రాజు, కార్యకర్తలు, మహిళ లు పాల్గొన్నారు. రాజంపేట్, బీబీపేట్, దోమకొండ, భిక్కనూరు మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కామారెడ్డి పట్టణంలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి


దోమకొండ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


భిక్కనూరు లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


రాజంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు


ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన తిప్పాపూర్ బీసీ సంఘం అధ్యక్షుడు కొండ సాయిలు

భిక్కనూరు/బీబీపేట్/రాజంపేట్, నవంబర్ 26 : భిక్కనూరు మండలంలో పలువురు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భిక్కనూరు మండలం తిప్పాపూర్‌కు చెందిన బీసీ సంఘం అధ్యక్షుడు కొండసాయిలు విప్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భిక్కనూరుకు చెందిన బచ్చగారి సంఘం సభ్యులు ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో భిక్కనూరు సర్పంచ్ తునికి వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ యాదగిరి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాంచంద్రం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజమౌళి, టౌన్ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు ప్రభాకర్, బాబు తదితరులు ఉన్నారు. దోమకొండ మండలంలోని చింతామన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బీఆర్ఎస్ దోమకొండ మండల అధ్యక్షుడు గండ్ర మధుసూదన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 35 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడం కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్, నర్సయ్య, నాగరాజురెడ్డి, తిరుపతి గౌడ్, శ్రీకాంత్, రమేశ్, నాగరాజు, పాలకుర్తి శేఖర్, విజయ్, నాగ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. రాజంపేట మండలం కొండాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఇనాం తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చవాన్ శంకర్, చవాన్ సోమ్లా, చవాన్ రెడ్యాతోపాటు మరికొందరు బీఆర్ఎస్‌లో చేరారు. జాజాల సురేందర్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్ల లచ్చయ్య, ఉపాధ్యక్షుడు గణేశ్ నాయక్, కొనకాలి నర్సింహులు, పీర్యా, లక్ష్మణ్, బీమయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి కలిసిన ఎమ్మెల్సీ ప్రకాశ్

బీబీపేట్, నవంబర్ 26: కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ అన్నారు. ఆదివారం జనగామలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి నివాసంలో ఆయనను కలిసి మాట్లాడారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, వెంకట్‌గౌడ్, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌పై అభిమానంతో పాట రాసిన యువకుడు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి

బీబీపేట్, నవంబర్ 26: కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డిపై అభిమానంతో బీబీపేట్ మండలం ఇస్సానగర్ గ్రామానికి చెందిన లింగాల యాదగిరి గౌడ్ పాట రాసి స్వయంగా అతనే పాడి యూట్యూబ్‌లో రిలీజ్ చేశాడు. ఈ సందర్భంగా తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్‌పై అభిమానంతో ఇదివరకే యాదగిరి గౌడ్ మూడు పాటలు రాసి పాడి రిలీజ్ చేశాడన్నారు. జనగామలో పాటకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు.